
# అన్వేషణ

దీపావళి
కథలపోటీలో
బహుమతి పొందిన
కథ




**మూడు ముళ్ళూ పడ్డయ్.... సంతోషం కనిపిస్తోంది వధూవరుల ముఖాల్లో; సంతృప్తి కనిపిస్తోంది వాళ్ల తల్లి తండ్రుల ముఖాల్లో. వధూవరుల ముఖాల్లోకే చూస్తున్నాడు మూర్తి. దేనికోసమో వెదకుతున్నాడు వాళ్ల ముఖాల్లో.**

సంతోషం తప్ప మరేదీ కనిపించటం లేదక్కడ. 'భవిష్యత్కాల జ్ఞానం లేదు పాపం' అని నవ్వుకున్నాడు.

అది నవ్వు కాదు... నిట్టూర్పు. భవిష్యత్కాల జ్ఞానం వున్నవాడిలా చిరునవ్వు నవ్వాడు. జ్ఞానిలా మందహాసం చేశాడు. తను జ్ఞానిననే అనుకుంటాడతను... అందరూ అక్షింతలు విసురుతున్నారు కల్యాణ మంటపంవైపు మూర్తి కూడా విసిరాడు. 'మీరు అన్యోన్యంగ వుండాలి' అంటూ విసిరాడు. తన దీవెన ఫలించాలి అని కోరుకుంటూ పందిరి బయటకొచ్చాడు. సిగరెట్టు వెలిగించాడు ... మంగళ వాయిద్యాలు మ్రోగుతున్నయ్...

మూర్తి పెళ్లిళ్లకు వెళ్లేవాడు కాదు రెండేళ్ల క్రితం పూర్తయిన దాదాపు పదమూడేళ్ల కాలంలోనూ అతను వెళ్లిన పెళ్లిళ్ల అయిదారు కంటె యెక్కువుండవ్; అందులో వకటి అతనిదే! మిగతావి చాలా దగ్గరవాళ్లవి – అతని చెల్లెళ్లవో, తమ్ముళ్లవో; అంతే. కానీ రెండు సంవత్సరాల్నుంచీ అతనిని పిలిచిన ప్రతి వ్యక్తి పెళ్లికీ వెళ్లాడు; పిలిచిన ప్రతి యింట్లో పెళ్లికీ వెళ్లాడు.

'ఆఁ... సలభయ్యేళ్లొచ్చినయ్... పిల్లలు యెదిగిరావటం లేదూ!? వాళ్ల కార్యాలకు చుట్టాలొద్దూ? అందుకే మనిషి మన్లోకి వస్తున్నాడు; మన లోకంలోకి వస్తున్నాడు' అన్నారు చుట్టాలు. వీళ్లంతా వకప్పుడు తమ యిళ్లల్లో జరిగిన పెళ్లిళ్లకు రాలేదని అతనిని దుమ్మెత్తిపోసినవాళ్లే. తల తిరిగి నోట్లోకొచ్చిందన్నారు కూడాను. దానర్థం యేమిటో వాళ్లకే తెలియాలి!

**రూ. 600 లు**
**బహుమతి పొందిన కథ**

'మనమ్మాయే కారణం. కొంచెం మంచీ, మర్యాదా నేర్పుతోంది మొగుడికి' అన్నారు మూర్తి భార్య తరఫువాళ్లు. వాళ్లల్లో వాళ్లనుకోవడమే గాకుండా మూర్తితో కూడా ఆ మాటే అన్నారు. అతనో అన్నప్పుడు మాత్రం నవ్వుతూ అన్నారు.

'మీ మాటెందుక్కాదనాలి?! మీ అమ్మాయే కారణం. ఆ కారణం మీరనుకుంటున్నది కాకపోతే మాత్రమేంపోయింది' అన్నాడు మూర్తి కూడా అలాంటప్పుడు. అతనూ నవ్వుతూనే అన్నాడు.

మూర్తి పందిట్లో కొచ్చాడు. మంగళ వాయిద్యాలు మ్రోగుతూనె వున్నయ్. వధూవరులు తలంబ్రాల సంబరంలో మునిగారు... ఆడవాళ్లు కూర్చున్న వైపుకు దృష్టి సారించాడు మళ్లీ... పిల్లలు నిద్రపోతున్నారు.

తెల్లవారుఝాము లగ్నం ... పెళ్లి పందిట్లో కొచ్చిన దగ్గర్నుంచీ అటువైపు చూస్తూనే వున్నాడు...కొందరు నవ్వుతున్నారు; వధూవరుల్ని

ప్రుత్సాహంగా చూస్తున్నవాళ్ళున్నారు; ఏ భావమూ లేకుండా చూస్తున్నవాళ్ళు మరికొందరు; తమ న్నెవరైనా చూస్తున్నారో లేదోనని చూసుకుంటున్నవాళ్ళు కొందరు; ఇంటిగుట్టు రచ్చకెక్కించుకుంటున్నవాళ్ళు మరికొందరు. వాళ్ళ మాటలేవీ మూర్తికి వినిపించటంలేదు. హస్త ముద్రికలు, భంగిములు ఏమేమి తెలియజేస్తాయో మూర్తికి బాగా తెల్సు. అతనికి పెళ్ళయ్యి పదిహేనేళ్ళయ్యింది! తన పెళ్ళయి ఎన్నేళ్ళయ్యిందో అతనికి బాగా గుర్తే!! ఎప్పుడూ గుర్తే!!!

'మూర్తీ! ఇక వెడదామా విడిదిలోకి. ఒక కునుకుతీస్తే కాఫీ ఉప్మాల వేళ్టికి లేవొచ్చు' అంటూ లేచాడొకాయన.

'ఇప్పుడింకేం నిద్దరా?! వెళ్ళి ఓ ఆట వేసుకుందాం పదండి' అన్నాడింకొకాయన.

'మీరు వెళ్ళండి' అన్నాడు మూర్తి.

'మనవాడు వేటలో పడ్డాడోయ్; ఇక రాడు. అయినా గురూ! పిల్ల పెళ్ళీడు కొస్తోంది. తల నెరిసిపోయింది మీసాలీ సేసినట్టే గుండుకూడా కొట్టించుకుంటేనేగానీ వయస్సు దాచుకోవటం జరిగేట్టులేదు. ఇప్పుడీ పోకిరి వేషాలేమిటి?' అంటూ యికిలించాడు పేకాట మిత్రుడు.

'ఒరేయ్! ఆ డోలువాడిందాకట్నుంచీ సరిగా వాయించటంలేదు. నీ చర్మం వొలిచి దానికెక్కడితే బాగా వాయిస్తాడేమో చూస్తాను; జాగ్రత్త' అన్నాడు మూర్తి. నవ్వుతూనే అన్నాడు. నవ్వులో కోపం వుంది; కాదు — కోపంలోనే కొంచెం నవ్వుంది. కోపంతోనే నవ్వాడు. ఆ నవ్వు అతని సంస్కారానికి నిదర్శనం. ఆ కోపం అతనిని అర్థంచేసుకోలేనివారి అజ్ఞానంపట్ల. మిత్రులిద్దరికీ యిదేమీ అర్థంకాలేదు. అతని నవ్వే కనిపించింది వాళ్ళకి. నవ్వుకుంటూనే వెళ్ళిపోయారు వాళ్ళు. వాళ్ళ నవ్వులో కోపంలేదు. బాధపడే మనస్సే కోప్పడుతుంది; దాంతో ఆ మనస్సే మరింత బాధపడ్తుంది. బాధ నుంచి రాని కోపం ఇతరులను మాత్రమే బాధపెడ్తుంది. మిత్రులిద్దరికీ ఏ బాధా లేదు; వాళ్ళకేఆలోచనలూ రావు పేకాట గురించి తప్ప.

ఒక్కళ్ళన్నా వుండకపోరు — యిదే మూర్తి ఆశ ... చూడాలి; చూడాల్సిందే. ఆ ఆశతోనే ఆడవాళ్ళవైపు దృష్టి సారించాడు మళ్ళీ...

అందమైన అమ్మాయిలున్నారు...అందమైన అమ్మలున్నారు;

తామూ అందమైనవాళ్ళమని అనుకుంటున్న వాళ్ళున్నారు...తామే అందమైనవాళ్ళమని అనుకుంటున్నవాళ్ళూ వున్నారు;

తమ అందం తమకు తెలియనివాళ్ళున్నారు... తాము అందమైనవాళ్ళమని తమకు తెలిసిన వాళ్ళున్నారు.

నగలలో వున్నవాళ్ళు కొంతమంది... పగలతో వున్నవాళ్ళు మరింతమంది.

అన్నిరకాలవాళ్ళూ వున్నారు ... కానీ అంతా వాళ్ళే! వాళ్ళే అందరూ!!

ఆడవాళ్ళవైపునుంచొకమ్మాయి మూర్తికి ముందు వరుసలో కూర్చున్నవాళ్ళవైపొస్తోంది — చేతిలో వకమ్మాయిని నడిపించుకుంటూ, చంకలో వక పిల్లాడిని వేసుకుని. మనిషిని చూడగానే అందంగా కనిపించదు. అందంగ వున్నదనీ అనిపించదు. చూడగా చూడగా కొన్నేళ్ళక్రితం అందంగా వుండేది అన్న అనుమానం మాత్రం కలిగిస్తుంది చాలామందికి. ఇప్పటికీ ఆ అందం అంత చెడలేదని అనిపించకపోయినా అంతా చెడలేదని కొందరికైనా అనిపిస్తుంది ... ముందు వరుసలో కూర్చున్న వ్యక్తి ఆమెను కళ్ళతోనే పిలచినట్లున్నాడు...ఆమె వచ్చింది. పెళ్ళివారిచ్చిన తాంబూలం పంచి ఆమె కిచ్చాడు తను. అతను ఏమీ మాట్లాడలేదు. ఆమె కూడా ఏమీ మాట్లాడలేదు. తిరిగి వెళ్ళిపోయింది.

ఆమెవైపే చూశాడు మూర్తి...ఎండిపోయిన మనిషి ... రక్తంలేదు ... 'ప్రపంచయుద్ధం వచ్చేసింది', 'చంటాడు లేచేశాడు' అని చెబితే రెంటికీ 'అలాగా' అనే సమాధానమిస్తుందామె; రెండో విషయానికి కొంచెం ఆదుర్దా కనబర్చు తుందేమోనన్న అనుమానంకూడా కలిగిస్తుం దామె ... ఆమె కూర్చున్నచోటు నుంచి మళ్ళీ



# దీపికా గీతిక

## డాక్టర్ దాశరథి

ఇటు పొమ్మంటా డొకడు
అటు పొమ్మంటా డొకడు
నీ మాటను ఎవ్వడు వినడు
నీ దారిని నువ్వు పో ! తమ్ముడూ !

ఒకరి వేదనను ఒకరు తెలుసుకునే
ఉత్తమ గుణమిపు డెక్కడ వుంది ?
నీ బాధను నువ్వు పడుతూవుండు !
నీ గాథను కావ్యంగా వండు !

జనారణ్యమీ మహానగరము —
పలుకరించుటకు సమయం లేదు;
ఉరుకూ పరుగూ అంటే బ్రతుకు
అలా లేనిది దొరకదు మెతుకు

పిచ్చి కళలతో కాలం గడిపే
వెర్రి లోకానికి కళలెందుకని ?
బొమ్మలు గీస్తే చూసేదెవరు ?
కమ్మలు వ్రాస్తే చదివేదెవరు ?

ఈ మహాటవీ మధ్యంలోను
ఈ మహాంధకార గర్భంలోను
గుమగుమలాడే పువ్వు ఉండదా ?
మిలమిలలాడే దివ్వె ఉండదా ?

ఆ పువ్వే నా నందనవని
ఆ దివ్వే నా దీపావళి



— ఫొటో : ఎస్. శివనారాయణ

[ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవి యీ కవితను విదేశ పర్యటనలో వుంటూ న్యూయార్కు (అమెరికా) నుంచి ప్రత్యేకంగా [ఆంధ్ర సచిత్ర వారపత్రికకోసం] వ్రాసి పంపారు. —సం.]

లేస్తోంది. తన ముందు వరుసలో కూర్చున్నవాడి వైపు చూశాడు మూర్తి అతనిలో ఏమీ చలనం లేదు కుర్చీ కానుకుని రాయిలా కూర్చున్నాడు. కానీ అతనే పిలచివుంటాడు. ఆమె అతని దగ్గర కొచ్చి నిలబడింది.

'ఏదీ...ఆ తాంబూలంలో వక్కపలుకుందేమో యివ్వు ... నాదగ్గిర వక్కపొడి అయిపోయింది' అన్నాడు

ఆమె వెదకి యిచ్చింది; 'వెదకటం—ఇవ్వటం' అన్న రెండు చర్యలు తప్ప మరేం కనిపించ లేదామెలో ... ఆమె యీమారుకూడా మాట్లాడ లేదు; అతను రెండో మాట మాట్లాడలేదు ... ఆమె తిరిగి వెళ్లిపోయింది. పిల్లలిద్దరూ ఆమె వెంటే వున్నారు.

'ఆమె మరీ అణకువగా వుంది' — మూర్తి అనుకున్నాడు. కానీ వీడో ? వీడు కర్కోటకుడు ! పాపం ! !

ఆమె వంకే చూస్తూ కూర్చున్నాడు మూర్తి ... తెల్లటి వెలుగు వస్తోంది. తెల్లవార్తోంది... అనుకూలవతియైన భార్య కనిపించింది. అన్యోన్య దాంపత్యమయితే మరింత బాగుండేది... ఎలా అవుతుంది ? వీడు — యీ ముందు వరుసలో రాయిలా కూర్చున్నవాడు— బండరాయి ! కర్కోటకుడు !! పాపం !!!...

అసలు అలాంటి మంచి అమ్మాయిని చేసుకున్నవాడు కర్కోటకుడెట్లా అవ్వగలిగాడు?... ప్చ్... దుర్మార్గుడు... అంతే !... అలాంటి స్త్రీని ప్రబంధాల్లో నాయికను నాయకుడు పూజించినట్లు పూజించొచ్చునే ? !... ఆవిడపట్ల మూర్తికి గౌరవం కలిగింది... అభిమానం పెరిగింది... ఆత్మీయత పొంగింది...

తెల్లవారింది... సూర్యుడు రాత్రంతా కప్పుకున్న నల్లటి దుప్పటి తీసి మడతపెట్టు కుంటున్నాడు. పెళ్లి పందిట్లోంచి నిద్రపోతున్న పిల్లల్ని భుజాల్న వేసుకుని బయల్దేరారు కొందరు; ఆవలించుకుంటూ బయల్దేరారందరూ... అంతా విడిది వైపు నడుస్తున్నారు. అట్లా నడుస్తూనే కర్కోటకుడి పరిచయం సంపాదించాడు మూర్తి. కర్కోటకుడి పేరు ప్రకాశరావు; ఆఫీసులో పని చేస్తున్నాట్ట. డ్రైవర్‌గానేమో ననుకున్నాడు మూర్తి. 'కాదు క్లర్కు' నన్నాడు ప్రకాశరావు... విడిదిలో కుర్చీలకీ, గోడలకీ చేరగిలపడ్డారందరూ...

ప్రకాశరావు (అదే... కర్కోటకుడు) సిగరెట్టు కాలుస్తూ కూర్చున్నాడు. అతని భార్య అతనికి కొంచెం దూరంగా కూర్చుని కాళ్లమీద పిల్లని నిద్రబుచ్చుతోంది... మూర్తి వాళ్లనే చూస్తున్నాడు.

తెల్లగా తెలవారింది... దంత ధావనాలు కానిస్తున్నారు. కాఫీ త్రాగాకే ఆ పని చేస్తామని కూర్చున్నారు గళ్ల లుంగీలవాళ్లు. మూర్తి లేచాడు — 'అలాంటి భార్యకు పరిచర్య చేసినా ఆనందమేనే' అనుకుంటూ లేచాడు. పూర్వ కాలంలో నాయకులు తమ తమ భార్యల ఆనందం

# "బొమ్మల మహాభారతం" ప్రారంభం!

## అన్వేషణ

కోసం తమ శక్తినంతా ధారపోశారు. భార్యల పాదాలకున్న పారాణిని ముద్దుపెట్టుకున్నారు. ఆధునిక సాహిత్యంలో కూడా యిలాంటి నాయకులు అప్పుడప్పుడూ కనిపిస్తారు. ఈ ప్రకాశరావుకి (అదే... యీ కర్కోటకుడికి) యివేమీ తెలియవు కాబోలు... మూర్తి ఆమె పాదాలవంక చూశాడు; ఎర్రగుల బీళ్లా కనిపించినయ్... దురదృష్టవంతురాలు — వాడు కర్కోటకుడు మరి...

'చిట్టితల్లీ! వీణ్ణి నేను మారుస్తానులే... నీకోసం యేదైనా చేస్తాను...' మనస్సులోనే అనుకున్నాడు మూర్తి.

కాఫీ వుప్మా లొచ్చినయ్ ... మూర్తి రెండు పళ్లాలతో వుప్మా తీసుకుని వాళ్లవైపు వెళ్లాడు. ఒకటి అతని కిచ్చాడు. రెండో పళ్లెం ఆమె కిచ్చాడు.

'మీకెందుకండి శ్రమ' అంటూనే అందుకుని సరిగా గోడ కానుకుని కూర్చున్నాడతను.

'అయ్యో! అయ్యో!! మీ కెం దు క ం డి శ్రమ' అందావిడ.

'శ్రమేముందండీ ఇందులో! మీరు కాళ్లమీద పిల్లని పడుకోబెట్టుకున్నారు. ఆయన నిద్రమగతలో వున్నారు. ఉప్మా అయిపోతే మళ్లీ కబురంపించి అది వచ్చేదాకా వుండాలి ... అన్నట్టు చూడండి... అయిపోవస్తోందికూడాను. ఉండండి ... నేనూ తెచ్చుకుంటాను' అని తనూ వక పళ్లెం తెచ్చుకుని వాళ్ల దగ్గరే చతికిలపడ్డాడు ... ఏవేవో మాట్లాడాడు. అతన్తో మాట్లాడుతూ ఆమె వంక చూశాడు. ఆమె వంక చూస్తూ అతన్తో మాట్లాడాడు. ఆమేం మాట్లాడలేదు. నవ్వుతూ, నవ్వుతోనే సమాధానాలిచ్చింది. ప్రకాశరావు (అదే... కర్కోటకుడు) కూడా మాట్లాడాడు. నవ్వించాడు. మూర్తి అతనికి దగ్గరివాడయ్యాడు.

ఉప్మా తీసుకువచ్చి మారు వడ్డించా డిద్దరికీ మూర్తి. ఆవిడకు మరింత వడ్డిస్తూ—

'ఇంకొంచెం వేసుకోండి...మీరు బలహీనంగా వున్నారు ... తింటేగాని ఆరోగ్యంగా వుండరు' అన్నాడు నవ్వుతూ.

అతన్నికూడా మరింత తినమన్నాడు. అతను కూడా బలహీనంగా కనిపిస్తున్నట్టు చెప్పాడు మూర్తి.

'మూర్తిగారూ! మనిషి ఆరోగ్యంగా వుండాలంటే కడుపుకు తింటే సరిపోదు. మనస్సుకు ఆలోచనలుకూడా రావాలి; ఆ వచ్చిన ఆలోచనలు మంచివీ, ఆరోగ్యకరమైనవీ అవ్వాలి. రెండోది లేనప్పుడు మొదటిదెంత వున్నా ప్రయోజనంలేదు. మనసొక దయ్యాలకొంప అయితే ముఖంలో ప్రేతాలే నాట్యం చేస్తయ్' అన్నాడు ప్రకాశరావు

[38 వ పేజీ చూడండి]

## భారతంలో ముఖ్యమైన రాజులు, రాణులు



పద్దెనిమిది పర్వాల ఇతిహాస గాథ "మహాభారతం" ... అంతా ధారావాహికంగా వెయ్యడం సాధ్యంకాని పని ... కొన్ని రసవత్తరమైన, పిన్నలనీ పెద్దలనీ అలరించగల ఘట్టాలను వరుసగా వేద్దామనుకుంటున్నాము. —సం॥

(పదే...కర్కోటకుడు) నవ్వుతూ.. కర్కోటకంగా నవ్వినట్లుంది మూర్తికి కాని జీవితంలో ప్రతి క్షణం నుంచీ పాఠాలు నేర్చుకున్నవాడిలా మాట్లాడా డనిపించింది...

ఆవిడ చుర చుర చూసింది భర్తవైపు. 'సదుకోవే' అంటూ పిల్లనొక దెబ్బవేసింది. ఏడుకున్నదికాస్తా లేచి ఏడుపు మొదలెట్టింది పిల్ల. దాన్ని శాపనార్థాలు పెట్టింది. పిల్లని తిడుతున్నంతసేపూ మొగుడివంకే చూసింది. అతగాడేదో గొణిగాడు తమనెవరన్నా చూస్తున్నారేమోనని చూసీ చూడనట్టు నలుగురివంకా చూశాడు...

పరిస్థితిలోని వుద్రిక్తతని తగ్గించేందుగ్గాను—

'కాఫీ బిందె, క్రింద పేకాటవాళ్ల దగ్గిర కెళ్లింది. అక్కణ్ణించి మనకి ఖాళీ బిందె మాత్రమే వస్తుంది. నేను త్రాగి మీ యిద్దరకూ తెస్తా నుండండి' అంటూ లేచాడు మూర్తి. .

ఎదురుగా వున్న గదిలోంచి వెళ్లాడు. ఎవరో ఆడవాళ్లు చీరెలు మార్చుకుంటున్నారా గదిలో. కాఫీ గ్లాసులోస్తే వస్తూ ప్రక్క గదిలోంచి బాల్కనీలో కొచ్చాడు మూర్తి. ప్రకాశరావుకూ, అతని భార్యకూ వెనకవైపుగా వచ్చాడు... సూర్య కిరణాలు బాల్కనీలోకి సూటిగా పడుతున్నయ్... ఆమె అంటోంది :

'ఈ చీరెతోనే వేళ్లాడాలి మళ్లీ. పెళ్లికి రెండు కొత్త పట్టుచీరెలకు కూడా గతిలేదు. ఇది విప్పితే మళ్లీ పాత పట్టుచీరే గతి...'

'నీకెన్ని వున్నా దరిద్రమే .. ఈ చీరె కొనేందుకే రెండొందలు అప్పు చెయ్యాల్సొచ్చింది తెల్సా...'

'నాకు కొనాలనేటప్పటికి మీకెప్పుడూ అప్పే... మీవాళ్ళకి కొనమంటే మాత్రం యెక్కణ్ణేని డబ్బు పుట్టుకొస్తుంది...'

'ఛీ... నోర్మయ్' అంటూ విసుక్కున్నాడు ప్రకాశరావు (అదే...?...).

# అన్వేషణ

[ 30వ పేజీ తరువాయి]

మూర్తి దగ్గాడు... వాళ్ల ముందుకొచ్చాడు. ఆమె కళ్లవెంట నీళ్లొస్తున్నయ్; ఆమె నోరు యేడుపు భంగిను దాల్చింది...

ఒక గ్లాసు అతనికిచ్చాడు మూర్తి. ఆమె కూడా చేయి జాపుతూ —

'అయ్యో! అయ్యో!! మీ కెందుకండి శ్రమ' అంది. నవ్వుతూ అంగి.

ఇప్పుడామె కళ్లల్లో నీళ్ల 'లేవు; అంతకు ముందు నీళ్ల వున్న లక్షణాలు కూడా లేవు

'శ్రమేవుందండీ యిందులో! అగునా యీమాటు శ్రమ పడ్డా ఫలితం దక్కలేదు. పేకాటరాయుళ్ల పానకాల స్వాములయ్యారు. కాఫీ అంతా అయిపోయింది. ఈ రెండు గ్లాసులూ దొరికేసరికి బ్రహ్మప్రళయం అయింది. మీరు కాఫీ మళ్లీ వచ్చేదాకా ఆగాల్సిందే' నంటూ రెండో గ్లాసులో కాఫీ చప్పరించాడు మూర్తి.

ఆవిడ చురచుర చూసింది మూర్తి వైపు...

'ఉప్మా అంతా గౌనునిండా తగలేసుకున్నావ్' అంటూ పిల్లనో దెబ్బ వేసింది... మాటల్తోగానీ చేతల్తోగానీ మనుష్యుల్ని హింసించేందు కామె కారణాలు వెదుక్కోనక్కర్లేదు; తనే సృష్టించ గలదు... పిల్ల వీపుమీద రెండో దెబ్బ వేస్తూ—

'ఫర్వాలేదులెండి' అంది నవ్వుతూ. నవ్వు తెచ్చిపెట్టుకున్నట్టే అనిపించింది మూర్తికి. ఆవిడ యేడుపే గాదు; నవ్వుకూడా తెప్పించుకో గలదు.

'అమ్మాయీ! నిన్నే మరామత్తు చెయ్యాలి. కానీ ఫలితం వుంటుందనుకోను. అందుకనా ప్రయత్నం చెయ్యను' అనుకున్నాడు కాఫీ త్రాగుతూ మూర్తి అలాంటి ప్రయత్నాలు మరోచోట చాలా చేశాడు మూర్తి. అతనికి పెళ్లయ్యి పదిహేనే ళ్లయ్యింది! తన పెళ్లయ్యి యెన్నేళ్లయ్యిందో అతనికి బాగా గుర్తే!! ఎప్పుడూ గుర్తే!!!

ఒక మధ్య వయస్కురాలొచ్చి ప్రకాశరావు భార్య ప్రక్కనే కూర్చుంది

'ఓ... రాజమ్మగారా!! కులాసానా?!... రుక్మిణొచ్చిందా?' అంది ప్రకాశరావు భార్య.

'లేదమ్మా... దాని అత్తగారు పోయిందిగా రెణ్ణెల్లక్రితం... రేపే మాసికం... అందుకనది రాలేదు' అందావిడ.

'అయ్యో! అయ్యో!! నారాయణ!!! ఆవిడ పోయిందా?' అని కళ్లవెంట నీళ్లు తెప్పించింది ప్రకాశరావు భార్య. నోరు కూడా యేడ్చేటట్లు పెట్టింది ఇదంతా కొన్ని సెకన్లలో చేసి —


'అన్నట్టు... రుక్మిణికి కొడుకు పుట్టాడా? లేకపోతే యింకా ఆడపిల్లలేనా' అంది నవ్వుతూ... ఇప్పుడామె కళ్లల్లో నీళ్ల లేవు; అంతకుముందు నీళ్ల వున్న లక్షణాలు కూడా లేవు... మూర్తి లేచి ప్రక్క గదిలోకి వెళ్లిపోయాడు.

అక్కడొక ముసలాయన — వయస్సు అరవై దాటే వుంటుంది — పీఠం వేసుకుని కూర్చున్నాడు. ఖద్దరు పంచెమీద ఖద్దరు చొక్కా వేసుకున్నాడు. అవి కొంచెం మాసివున్నయ్. కానీ మీద వేసుకున్న వుత్తరీయం మాత్రం క్రొత్తదే. గడి విప్పి కొన్ని గంట లయిందనిపిస్తుంది. కాగితంవంక కళ్లజోడు లోంచి చూస్తూ, చుట్టూవున్నవాళ్లవంక కళ్లజోడు పైనుంచి చూస్తూ ఏదో చదువుతున్నాడు. సదస్యం సమయంలో వధూవరుల నాశీర్వదిస్తూ చదివేందుకు పంచరత్నాలు వ్రాసుకొచ్చాడు; వాటికి తుదిమెరుగులు దిద్దుతున్నాడు. లగ్న సమయంలో కొన్ని రత్నాలు బయటకు తీశాడాయన ... దీర్ఘరోగాన్ని మరచిపోయేందుకు ఏదో వ్యాపకంకోసం దేవుళ్లాడుతున్న మనిషిలా కనిపిస్తాడు...పద్యంలో వక్కొక్క పాదం చదువుతూ వ్యాఖ్యానం చేస్తున్నాడు.

'అసలు వధూవరులు రెండు ప్రాణులయినా మూడుముళ్లూ పడంగానే వక్కరైపోవాలి; వివాహం వుద్దేశ్యం అదే... ఆ అనుబంధం ఏర్పడాలి. ఆ ప్రేమ, ఆ ఆప్యాయత, ఆ పరస్పర అవగాహన — యివన్నీ రావాలి. ఇద్దరూ విడదీయలేనంతగా కల్సిపోవాలి; కలకాలం అట్లా వుండిపోవాలి. అందుకని ఇక్కడేం రాశానూ?... 'నీరు — పాలు' వలె అన్నాను. పాలల్లో నీళ్ల కలిపేంతవరకే యిది నీరు, యిది పాలు అని చెప్పగలం; కలిపేశాక?! ... యిక యిది నీరు అని బ్రహ్మరుద్రుడుకూడా చెప్పలేడు ... అట్లా కలసిపోవాలి...'

ఇంతలో అక్కడకొక ముసలావిడొచ్చింది; ఆయన భార్యేనట ఆవిడ.

'ఒక రూపాయిస్తే రిక్షాలో నారాయణపురం వెళ్లొస్తా. మా దత్తన్నయ్య (అన్నయ్య పేరు దత్తు కాబోలు; లేదా దత్తతకు పోయిన అన్నయ్య కావొచ్చు — వివరణ సరిగాలేదు) వియ్యాలవారిల్లు నారాయణపురంలోట. ఇందాకా వచ్చి చూడకుండా వెడితే బాగుండదు. వాళ్లని చూసొస్తా ... ఆ పని అయితే యిటునించి యిటే వెళ్లిపోవచ్చు' అంది.



## దీపావళి కథల పోటీలో రు. 600 బహుమతి పొందిన కథ

# అన్వేషణ

'ఏమిటీ ... రూపాయా! ఉల్లిపాయా?! తోచీ తోచనమ్మ తోడికోడలు పుట్టింటి కెళ్లిందిట ... వాళ్లని చూసిరావాలా? బాగుంది! యివన్నీ చేస్తావనే నిన్ను పెద్దవాడి దగ్గిర వుండిపొమ్మన్నాను; కానీ 'తై' అంటూ వెంటపడ్డావ్ ... చాల్చాల్లే ... ఫో...అవతలకి ఫో' అంటూ కసురుకున్నాడు. ఆవిడ చీరె కొంగు భుజంమీదకు లాక్కుంటూ వెళ్లిపోయింది.

'ఆఁ ... ఏం చెబుతున్నాను? ... అన్యోన్య దాంపత్యం సంగతి కదూ? ... సామాన్యంగా వధూవరులను పార్వతీ పరమేశ్వరుల మాదిరి, సీతారాముల మాదిరి సంసారం సాగించమని ఆశీర్వదిస్తారు కానీ అవన్నీ అందర్లూ చెపుతున్నవే. అందుకని నేను క్రొత్తవి చెప్పాను. కానీ సీతారాములు అన్నది పాత వుపమానమయినా అది వుంచాను. ఎందుకని? వాళ్లు ఆదర్శదంపతులు. వాళ్లు రావాల్సిందే; తప్పదు. వాళ్లకితోడు యింకేం రాశాన్నేను? 'ఉష — అనిరుద్ధులు', 'రతీ—మన్మధులు' ... యిలా క్రొత్తగా రాశాను. ఆఁ ... ఇంకా క్రొత్తజంటల పేర్లు చెప్పండయ్యా. మీ కుర్రాళ్లకి యిటీవల పేర్లు బాగా తెలుస్తాయ్; నవలలు అవీ చదువుతూవుంటారుగా ... చెప్పండి' అంటూ ఆగాడు.

'దేవదాసు — పార్వతి' అన్నాడొక మధ్య వయస్కుడు. కుర్రకారుకోవకి రావాలనే ఉబలాటం వున్నవాడు. అతని వాలకం చూస్తుంటే ఇంతవరకూ జులాయిగా తిరిగినా శేషజీవితం పెద్దమనిషిగా గడపాలని నిర్ణయించుకున్నట్టు కనిపిస్తాడు. కానీ ఆ నిర్ణయం తీసుకున్నందుకు బాధపడుతున్నట్టు కూడా కనిపిస్తాడు.

'అబ్బే ... వాళ్లు పెళ్లి చేసుకోలేదు. వాళ్లు దంపతులు కారు ... ఆ పార్వతి మరెవర్నో పెళ్ళి చేసుకుంది' అని కొట్టిపారేశాడు ముసలాయన.

'పోనీ లైలా — మజ్నూ' అన్నాడింకొకాయన. 'పెద్దమనిషిలా జీవించటానికి యింకా చాలా వ్యవధి వుంది; ఏమంత తొందరొచ్చింది గనక' అని అనుకుంటున్నట్లుంటాడీయన.

'అబ్బే వాళ్లూ పనికిరారు. పైగా ఆ ఉపమానం అమంగళంకూడాను. ప్రేమించుకుని వాళ్లిద్దరూ చచ్చిపోయారు; పెళ్లి చేసుకోలేదు' అన్నాడు ముసలాయన.

'అయితే మీకు పెళ్లి చేసుకుని చచ్చిపోయిన వాళ్లు కావాలా? అయితే వున్నవాళ్లంతా వాళ్లే' అన్నాడింకొకాయన. ఈయన్ని చూడంగానే 'మనం గౌరవించక్కర్లేదితగాణ్ణి' అని నిశ్చయించుకుంటా రందరూ.

'అవేం మాటలయ్యా? సందర్భం ఏమిటీ యిక్కడ? పెళ్లి చేసుకుని ప్రేమించుకుంటూ అన్యోన్యంగా వున్న దంపతులు కావాలి మన పంచరత్నాలకి ... అందువల్ల...'

'బాబాయ్‌గారూ! అయితే మీరు వెనక్కివెళ్లి పురాణాల్లోనూ, ఇతిహాసాల్లోనూ వెతుక్కోవాల్సిందే. అక్కడే దొరుకుతారు; వాళ్ల చరిత్రలు మనకి సంపూర్ణంగా తెలియవ్‌గదా మరి' అంటూ నవ్వేశాడు మూర్తి.

'అందుకనే చివరి రెండు పద్యాల్లో మనుష్యుల పేర్లూ, దేవతల పేర్లూ ఎత్తకుండా 'రాకాచంద్రులు', 'ఉషోభామినీ సూర్యులు' అని, యింకా చెట్లూ చేమలూ ... యిట్లా వీటితో నింపేశాను ... వినండి' అంటూ రాగయుక్తంగా చదవటం మొదలెట్టాడు.

'మేనేజర్‌గారెక్కడ? మేనేజర్‌గారెక్కడ?' అంటూ గాలిదుమారం మాదిరొచ్చిందొకావిడ. లగ్న సమయంలో చాలాసార్లు చూశాడావిణ్ణి మూర్తి — సాక్షాత్కరించినప్పుడల్లా ఆవిడ నోటి వెంట ఆ మాటలే విన్నాడు. ఆవిడ దగ్గిర పనిచేసే మేనేజరున్నాడు కాబోల్ననుకున్నాడు మొదట; కానీ అదేంకాదుట. ఆ మేనేజరన్న వ్యక్తి ఆమె భర్తేనట. ఏదో పెద్ద కంపెనీలో సేల్సు మేనేజరుట. తన భర్త అంత గొప్పవాడు కావటం వల్ల తననందరూ అంతకంటే గొప్పగా గౌరవించాలని ఆవిడ అభిలాషట. అందుకనే ఆయనను పోరి పెళ్లిళ్లకు వెంటబెట్టుకొస్తుందిట. కానీ తీరా వచ్చాక ఆయన ఆమె వెంట వుండడు; ఆమె కంటపడడు.

'ఇక్కడా లేరే' అంటూ నిష్క్రమించిందావిడ.


ఆంధ్ర పత్రిక
ఆదివారం
అనుబంధంలో
• షూజా బొమ్మల కథ
• పిల్లల సీరియల్
• వింత - యదార్థం
చదవండి!


* * *

మూర్తి తిరుగు ప్రయాణం అయ్యాడు. 'వస్తానండీ' అంటూ అందర్తోనూ చెప్పాడు. ప్రకాశరావు (అదే — పాపం ప్రకాశరావు!) కూడా కలిశాడు. అతని భార్య కూడా అతనికి దూరంగా కాళ్లమీద పిల్లవాడిని పడుకోబెట్టుకుని కూర్చుంది. ఆమెవంకే చూశాడు మూర్తి. రక్తం లేదు; యెండిపోయిన మనిషి — మనస్సు యెండిపోయిన మనిషి. సంతోషపెట్టటం అన్న పని చస్తే చెయ్యనని శపథం పట్టిన మనిషి. సంతోషపడటం అంటే యేమిటో నేర్చుకోనని నిర్ణయించుకున్న మనిషి; ఆ నిర్ణయం తీసుకుని కొన్ని జన్మలయిందనిపించే మనిషి. ఆమె కళ్లు దేనికోసమో వెదకుతూనే వుంటయ్ — సంతృప్తికోసం మాత్రం కాదు. ఆమె పాదాలవంక చూశాడు; అరికాళ్లలో నల్లని పగుళ్లు కనిపిస్తున్నయ్...

'వస్తానండీ అన్నగారూ! మళ్లీ కలుద్దాం' అన్నాడు మూర్తి ప్రకాశరావుతో.

పంచరత్నాల ముసలాయన కనిపించాడు. ఆయన యేదో ఆలోచిస్తున్నట్లే వుంటాడెప్పుడూ. నెత్తిమీద బరువేదో దించేసుకోవాలి అన్నట్టు చుట్టూ చూస్తూ వుంటాడు. బరువు దించేసుకునేందుకు వీలైన ప్రదేశం యేదా అని వెదకుతున్నవాడిలా కనిపిస్తాడు.

మేనేజరుగారి భార్య కూడా యెదురైంది — 'మేనేజరుగారెక్కడ? మేనేజరుగారెక్కడ?' అంటూ. ఇంతవరకూ మేనేజరుగారు మూర్తికి కనిపించలేదు ఆమె సంగతి సరేసరి! ఆమెకాయన ఎప్పుడూ కనిపించడుమరి! ఆయనకోసమే వెదకుతోందామె; ఆయనకోసం వెదకుతూనే వుంటుందామె.

'వస్తాను బాబాయ్!' అన్నాడు మూర్తి పెండ్లికొడుకు తండ్రితో.

'అదేమిట్రా?! గృహప్రవేశానికి రాకపోయినా అప్పగింతలయ్యేంతవరకన్నా వుండరాదూ? మేమటూ, నువ్విటూ వెళ్లిపోవచ్చును గదా' అన్నాడాయన.

'కాదులే బాబాయ్! కొంచెం తొందర పనులున్నయ్ ... లగ్నం వేళ్టికి వుండటం ముఖ్యం; తర్వాత తంతంతా మామూలేగదా.'

'ఆఁ ... వచ్చే యేడు ఆఖరిదాని పెళ్లి చేసేస్తాను. నువ్వు తప్పకుండా రావాల్రా అబ్బాయ్. పెళ్లాం పిల్లల్ని కూడా తీసుకురావాలి' అన్నాడాయన.

'ఆ ... అట్లాగే ... తప్పకుండా వస్తాను' అన్నాడు మూర్తి.

'వచ్చేయేడే నాన్న షష్ఠిపూర్తి; నువ్వు తప్పకుండా రావాలి' అన్నాడు పెళ్లికొడుకు పెద్దన్నగారు.

'చెప్పలేదేం ... తప్పకుండాను' అన్నాడు మూర్తి ఉత్సాహంగా.

'అప్పుడు అమ్మమ్మనీ, తాతయ్యనీ పీటలమీద కూర్చోబెట్టి యిద్దరికీ మళ్లీ పెళ్లి చేస్తాం' అందో చిన్నపిల్ల.

'ఆఁ ... పెళ్లి చేస్తావే భడవకానా! అప్పుడు మీ అమ్మమ్మని చేసుకోన్నేను. నిన్నే చేసుకుంటాను తెల్సా' అన్నాడాయన నవ్వుతూ.

'అప్పుడు తప్పకుండా వస్తాను బాబాయ్' అన్నాడు మూర్తి.

అవును ... అతను తప్పకుండా వస్తాడు; వస్తూనేవుంటాడు. ఒక్క సంవత్సరంలో అతనిని మార్చివేసే సంఘటనలు జరగవు. పైగా అప్పటికి అతనికి పెళ్లయ్యి పదహారేళ్లవుతుంది! తన పెళ్లయ్యి ఎన్నేళ్లయ్యిందో అతనికి బాగా గుర్తే!! ఎప్పుడూ గుర్తే!!!